

సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం 9 ఫిబ్రవరి 2026 4 పేజీలు








# మున్సిపల్ పోరులో వరదలై పారుతున్న మద్యం

- మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లకు మద్యం చూపి మచ్చిక
- ఎక్కడ చూసిన యదేచ్ఛగా మద్యం పంపకాలు
- ఇదే అదునుగా నాసిరకమైన మద్యం విక్రయాలు, జనాల అరోగ్యానికి ముప్పు
- చూసి చూడనట్టు వ్యవహారిస్తున్న ఎక్సైజ్ శాఖ...

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇప్పుడు కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా ప్రచార హోరు ఏ విధంగా సాగుతుందో, ఓటర్లను లోబట్టుకోవడం కోసం మద్యం ఏరులై పారుతుంది. రోజుకు లక్షల్లో మద్యం చేతులు మారుతున్నాయి, పోలింగ్ వరకు ఓటర్లను మత్తులో చిత్తు చేసి తమవైపుకి లాక్కోవాలని పోటీ చేసిన అభ్యర్థులు తహతహలాడుతున్నారు దీంతో క్వాటర్, బీరు, ఫుల్ బాటిల్, ఆఫ్ బాటిల్ ఇలా తేడాలేకుండా ఎవరికి నచ్చిన బ్రాండ్ వాళ్లకిచ్చి ఓటర్లు తమవైపే ఉన్నారని ధీమాగా ఉన్నారు అభ్యర్థులు, సందంట్లో సడెమియా అన్నట్టు నకీలిమద్యం కూడా పెద్ద ఎత్తున సరఫరా అవుతుందని అవి సేవించిన వ్యక్తులు చెపుతున్నారు.గతంలో తాగితే వచ్చే రుచి రావటంలేదని,ఏదో నీళ్లలా ఉన్నట్టు వస్తుందని వాపోతున్నారు.వచ్చేది ఉచితంగానే కాబట్టి తల పగలగొట్టుకోవటం కోసం ఏ బండైతే ఏంటి అన్నట్టు చెప్పలేకా , ఒప్పుకోకా మద్యం ప్రియులు మందేసి చిందేస్తున్నారు.. 2లో..



పోలింగ్ సందర్భంగా

## ప్రచార కార్యక్రమాలపై నిషేధం

### - పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలి



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, భీంగల్ పట్టణాలలో ఈ నెల 09వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ (మిగతా 2లో)

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### - రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

**సూర్య నిజాంసాగర్**

బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన బిచ్కుంద మండల కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ల ఆధ్వర్యంలో ఎన్నికల బరిలో ఉన్న 12 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి మంత్రి కి ఘన స్వాగతం (మిగతా 2లో)



నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా

## ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు నిర్వహణ




### - పోలీస్ కమీషనర్ వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలో జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు (మిగతా 2లో)

# మున్సిపల్ పోరులో వరదలై పారుతున్న మద్యం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల హడావిడి మొదలైంది దీనికి అనుగుణంగా ఆయా వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓవైపు ప్రచార హోరు కొనసాగిస్తూనే, మరోవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇంటింటికి వెళ్లి మహిళలను అభ్యర్థి,లేక అభ్యర్థి భార్య ప్రచారం నిర్వహిస్తుండగా, మగవాళ్లకు మందును ఎరగావేసి మత్తులోకి దించుతున్నారు.

**- లక్షల్లో మద్యం సరఫరా -**

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**

కామారెడ్డి పట్టణంలో ఒక్కొక్క వాడలో ప్రధాన పార్టీలతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా పోటీ చేస్తున్నారు సగటున ఒక వార్డుకు ఆరుగురు చొప్పున ఎన్నికల బరిలో ఉన్నారు, ప్రతి అభ్యర్థి ఉదయం నుండి సాయంత్రం రాత్రి వరకు మద్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఓటర్లకు అప్పచెబుతున్నారు, చిన్న బ్రాండ్ నుండి పెద్ద బ్రాండ్ వరకు విస్కీ బీర్లు దీంతోపాటు వైన్, అలాగే చీప్ లిక్కర్, అవసరమైన చోట గుడుంబా కూడా ఇస్తున్నారు, దీనిని తీసుకున్న ఓటర్లు




రోజంతా మద్యంలోనే తేలిగాడుతున్నారు, ఇంత తంతు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి...

**- నాసిరకమైన మద్యం తో ప్రజల ఆరోగ్యానికి ముప్పు....**

పట్టణంలో ప్రతి వార్డులో ఈ నాసిరకమైన మందు సరఫరా జరుగుతున్నట్లు ప్రాథమికంగా తెలిసింది దీంతో దీన్ని సేవించిన మద్యం ప్రియుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద పెద్ద బ్రాండు స్టిక్కర్లతో నిజంగానే పోలివున్న మద్యం పార్టీలను చూసి మద్యం ప్రియులు సేవిస్తున్నప్పటికీ నాసిరకమైన మద్యం ఉండడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు జరుగుతుందనేది సత్యం...

**- అంతా గపుచుప్....**

మున్సిపల్ ఎన్నికల్లో ఇంత పెద్ద మొత్తంలో లక్షల విలువ చేసే మద్యం సరఫరా జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నిరీత్నట్లు వ్యవహరిస్తున్నారు, బహిరంగనే మద్యం బాటిళ్లు సరఫరా జరుగుతున్నప్పటికీ ఎక్కడ ఒక చోట కూడా పట్టుకున్న దాఖలాలు కనిపించలేదు, అసలు ఎక్సైజ్ అధికారులు ఇతర అధికారులు ఎవరు కూడా ఆటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు పట్టణంలో దాదాపుగా కోట్లల్లో మద్యం సరఫరా జరిగినట్లు అంచనాలు ఉన్నాయి. ఇకనైనా మద్యం నియంత్రించి నాసికమైన మద్యాన్ని పట్టుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులకు ఉందని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**(మొదటి పేజి తరువాయి)**

పలికారు. ఆదివారం మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్యకర్తల మధ్యలో భారీ కేట్ కట్ చేయించి ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మహిళలతో కలిసి బిచ్కుంద మండల కేంద్రంలో ప్రజలతో కలిసి భారీ రోడ్ షో గా వెళ్తూ ప్రజలకు మంత్రి అభివాదం చేశారు. బిచ్కుంద బస్టాండ్ వద్ద కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు..ఈ కార్నర్ మీటింగ్‌లో మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ. బిచ్కుంద మున్సిపాలిటీలో 12 కు 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని కార్యకర్తలకు సూచించారు. ఆ దిశగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఉన్నత విద్యా వంతుడు, జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికై పట్టుదలతో, గొప్ప సంకల్పంతో ముందుకు వెళ్తున్నాడని మంత్రి అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషి చేస్తున్నారు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే కష్టపడి పని చేస్తున్నారు అన్నారు. ప్రజలందరూ ఎమ్మెల్యే వెంట నడుస్తూ నియోజక వర్గ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.మీటింగ్ కు భారీ సంఖ్యలో తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మద్దతు తెలిపినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు..భారీ జన స్పందనను చూసి కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖరారు అయిందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.మొత్తం 12 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జుక్కల్ నియోజక వర్గానికి అధిక మొత్తంలో నిధులు తీసుకు వచ్చి బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని, వార్డులలో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని మేము కృషి చేస్తున్నాము అన్నారు.బిచ్కుంద కానీ, జుక్కల్ నియోజకవర్గం గానీ అభివృద్ధి చెందడం ఏ మాత్రం ఇష్టం లేని బీఆర్ఎస్ నాయకులు ఇలా ఆటంకాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.ఎవరెన్ని కుట్రలు చేసినా బిచ్కుందను ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్ది అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శనివారం బిచ్కుందలో కేటీఆర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గెలుపు అసలు గెలుపే కాదు అని, నా దృష్టిలో హన్మంత్ షిండే నే ఎమ్మెల్యే అనడం పట్ల ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఘాటుగా స్పందించారు.. అధికారం పోయినా కేటీఆర్ కు ఇంకా అహంకారం తగ్గలేదని, 2009 లో కేటీఆర్ సిరిసిల్ల నుండి మొదటిసారి పోటీ చేసి ముక్కి మూలిగి 171 ఓట్లతో గెలిచాడని గుర్తుచేశారు.అలాంటింది నేడు బిచ్కుందకు వచ్చి నా మెజారిటీ గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించలేని వారు నాయకుడు ఎలా అవుతారని మండిపడ్డారు. ఈ మోసగాళ్ల మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో బిచ్కుంద ప్రజలు లేరని, ప్రజలకు వీళ్ల అవినీతి చరిత్ర అంతా తెలుసని అన్నారు.. గత ఎన్నికల ఫలితాలే వాటికి నిదర్శనమని చెప్పారు. ప్రజలందరూ అధికార పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. బిచ్కుంద మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా అని సభా ముఖంగా ప్రజలకు హామీ ఇచ్చారు. కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయం అన్నారు. బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**- పాల్గొన్న 12వ వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి స్వామి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అల్టిమేట్ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక 12వ వార్డులో టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కాసర్ల గోదావరి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం రోజున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాసర్ల గోదావరి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు తూట్లు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు పూర్తిస్థాయిలో నమ్మకం పోయిందని కాంగ్రెస్ పార్టీని చీదరించుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రం తెచ్చిన ఘనత కేసీఆర్ దేనిని మళ్లీ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టనున్నట్లు ఆమె తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీలో టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయ దంక మోగిస్తుందని ఆమె అన్నారు. ఈ ర్యాలీలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసర్ల స్వామి,నరేష్ శీను వెంకటి,రమేష్, రాజేష్, లక్ష్మణ్, టిఆర్ఎస్ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు,పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.



## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

**(మొదటి పేజి తరువాయి)**

సమయంలో పై పట్టణాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు.

## నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు నిర్వహణ

**(మొదటి పేజి తరువాయి)**

నిర్వహించబడింది. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలు పరిరక్షించడం , ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ చేపట్టినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్, భీంగల్ లోని ప్రధాన రహదారులు , జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు , సున్నిత ప్రాంతాల్లో పోలీస్ బలగాలు పాదయాత్రగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. ఎన్నికల సమయంలో ఎలాంటి సమస్య తలెత్తిన పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. ఇట్టి ఫ్లాగ్ మార్చిన వలన ఎన్నికలవేళ ప్రజల్లో భద్రతాభావం , నమ్మకం పెరుగుతుందని , పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఏసీపీలు, సిఐలు , ఎస్.ఐ లు , క్యూ.ఆర్.టి సిబ్బంది , ఆర్మ్డు రిజర్వ్ సిబ్బంది మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## అవకాశమిస్తే.. 42వ డివిజన్?ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**- కేశ మహేష్**

**సూర్య ఇందూరు**



ఒక్కసారి తనకు కార్పొరేటర్?గా అవకాశం ఇస్తే 42వ డివిజన్?ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ కార్పొరేటర్? అభ్యర్థి కేశ మహేష్ అన్నారు.ఈ మేరకు ?కాలనీల్లో ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఎల్లవేళలా ప్రజల మధ్యే ఉంటా..ఈ సందర్భంగా మహేష్ కాలనీల్లో తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. పలు కాలనీల్లో సమస్యలను ప్రజలు వివరించగా తనను కార్పొరేటర్?గా గెలిపిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మేయర్? పీఠం కైవసం చేసుకుందామని వెల్లడించారు.

## నమ్మకాన్ని వమ్ము చేయం.. అభివృద్ధి చేసి చూపిస్తాం

**- 19వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిని కట్పల్లి సమంత....**

**సూర్య ఇందూరు**



తనను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని 19వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థినీ కట్పల్లి సమంత అన్నారు. ఈ మేరకు కాలనీల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేయమని.. నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని 19వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిని కట్పల్లి సమంత అన్నారు.ఈ సందర్భంగా డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. జనసేవ కురాలిగా ఉంటా.. ఈ సందర్భంగా కట్పల్లి సమంత కాలనీలో ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరిని కలిశారు.కాంగ్రెస్ పార్టీ కి ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ప్రతిఒక్క సమస్యపై అవగాహన ఉందన్నారు. అవకాశం ఇస్తే వాటిని పరిష్కరించి ముందుకు వెళ్తానన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే ఇందూరు నాటకం

# మున్సిపాలిటీలో అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదా

### -ఎంపీ అరవింద్ పై ఘాటు విమర్శలు - కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి మాజీ మేయర్ ధర్మపురి సంజయ్

**సూర్య ఇందూరు**

గత నిజామాబాద్ మున్సిపాలిటీలో రెండు పర్యాయలు చైర్మన్ పదవిలో ఉన్నప్పుడు ఇందూరు పేరు మార్పు చేయాలని గుర్తుకు రాలేదా అని సంజయ్ ప్రశ్నించారు. ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో రాజకీయంగా పొందడానికి బీజేపీ ఎంపీ అరవింద్ మరోసారి ఇందూరు పేరును వాడుకుంటున్నారని మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...తన తండ్రి ధర్మపురి శ్రీనివాస్ రాజకీయాలకు దూరం కావడంతో నిజామాబాద్ అభివృద్ధి కుంటుపడ్డదన్నారు. నగర అభివృద్ధి విషయంలో గాంధీ చౌక్ లో బహిరంగ చర్చకు సిద్ధమాఅని తన తమ్ముడు ఎంపీ ధర్మపురి అరవింద్ కు సంజయ్ సవాల్ విసిరారు.గతంలో రెండు పర్యాయలు మున్సిపల్ చైర్మన్ గా ఉన్న బిజెపి పార్టీ ఇందూరు పేరును ఎందుకు మార్చలేదని ఇప్పుడే ఎందుకు గుర్తొచ్చిందని



ప్రశ్నించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నగర అభివృద్ధి శూన్యమని, కార్పొరేటర్లు సైతం ఫోన్ చేస్తే స్పందించలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో 70 శాతం ఇండ్లలో ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.రేషన్ కార్డులు అందరికీ ఇచ్చామన్నారు. మోడీ గొప్పలు చెప్పే గుజరాత్ లో కూడా సన్న బియ్యం ఇస్తలేరన్నారు. అద్దాలు పెట్టుకొని చేతులు ఊపితే రాజకీయం కాదు. ఎంపీ అరవింద్ స్మార్ట్ సిటీ ఎందుకు తేలేదని. దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగే అరవింద్ కు పనిచేసే ముఖం ఉందా అని ప్రశ్నించారు.దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తుండన్నారు. నిజామాబాద్ రోడ్ల అభివృద్ధి కోసం 60 కోట్లు ఇచ్చామన్నారు. పనిచేసే వారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ ని మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించారని,పురపాలక ఎన్నికల్లో నూ అభివృద్ధి కోసం మేయర్ పీఠం కైవసం చేసుకోవడం ఖాయమన్నారు.నా హాయంలో అభివృద్ధి ఏం జరిగిందో ప్రజలకు తెలుసని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారడానికి బీఆర్ఎస్ పాలనే కారణమన్నారు. అందువల్లే కాంగ్రెస్ హామీల అమలులో కొంచెం వేగం తగ్గిందన్నారు.తాను వ్యక్తిగతంగా ఎవరిపైన విమర్శలు చేసేది లేదని,బిజెపి నినాదం మన ఇందూరు మన మేయర్ ను ఆయన తప్పు పట్టారు. ఏదైనా నిర్ణయం ప్రజల చేతిలోనే ఉంటుందని,ప్రజల తీర్పే శిరోధర్యమని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.తాను ఎప్పటికీ డీ.ఎస్ అడుగుజాడల్లోనే నడుస్తానని ధర్మపురి సందీప్ స్పష్టం చేశారు.

## ర్యాగట్లపల్లి గ్రామ రెడ్డి సంఘ సంఘ కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామ రెడ్డి సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకిటి గంగారెడ్డి, కార్యదర్శి రత్నం రెడ్డి,,కోశాధికారి మహిపాల్ రెడ్డి, సభ్యులు నాగన్నగారి సిద్ధిరాంరెడ్డి, సామ కరుణాకర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంఘ సభ్యులు మాట్లాడుతూ రెడ్డి సంఘ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉన్నారు.

## తగ్గు ముఖంగా గోదావరి నది

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది తగ్గు ముఖంగా ప్రవహిస్తుంది. ఆదివారం గోదావరి నదిలో నీరు తగ్గు ముఖంగా నిలకడగా ప్రవహిస్తూ ఉండడంతో గోదావరి నదిలోని శివాలయం బయటకు కనిపిస్తోంది. దిగువ ప్రాంతమైనటువంటి ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుండి వరద కాలువల మరియు లిఫ్ట్ కాలువల నుండి గోదావరి నీళ్లు పంట కొరకు సాగునీరును విడుదల చేయడంతో గోదావరి నదిలో నీరు తగ్గుతుండడంతో శివాలయం కనిపిస్తూ ఉంది. గోదావరి నదికి జిల్లాలోని మరియు ఇతర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్నానాలను ఆచరించి మొక్కులను చెల్లించుకున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1970–71 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం వారు చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు.గత 55 సంవత్సరాల తర్వాత ఒకే వేదిక పై మిత్రులంత కలుసుకుని వారు చదివినప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరికొకరు అలింగనం చేసుకొని ఆత్మీయతను పంచుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులు నారాయణరెడ్డి, లింగారెడ్డి,రాజు ప్రకాష్,ప్రధానోపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు షాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రతాప్ రెడ్డి, రఘునాథ్,సుధాకర్,గురునాథ్,చంద్రశేఖర్, నరసింహారెడ్డి, సాజిత్, మనోహర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నీటి సంద్రమైన ఇస్రోజి వాడి.!
## లాల్ సలాం కామ్రేడ్ అంటూ వీడ్కోలు.!!

**-లోకోటి చందర్ ఆలియాస్ స్వామి ఆలియాస్ ప్రభాకర్ అంత్యక్రియలో పాల్గొన్న ప్రముఖులు**

**సూర్య కామారెడ్డి.**




కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామంలో ఆదివారం రోజున ప్రజలంతా పుట్టెడు దుఃఖంతో కన్నీటి పర్యంతమయ్యారు వివరాల్లోకి వెళితే గ్రామ వాస్తవ్యుడు లోకోటి చందర్ ఎన్కౌంటర్లో మరణించగా ఆదివారం రోజున తన భారతీవదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చారు, గ్రామంలో ప్రతి ఒక్కరూ పెద్ద దిక్కు మాకంటూ ఒక అండ దండ ఇన్ని రోజులు ఉండే , ఈ రోజు నుండి మాకు ఎవరున్నారు అంటూ అండ దండా చివరికి అన్న లేకుండా పోయాడు అంటూ ఒకరినొకరు మాట్లాడుకుంటూ బొరున విలపించారు, ఈ దృశ్యాలను చూస్తున్నటువంటి వారంతా దుఃఖాన్ని ఆపుకోలేక పోయారు తన జీవితమే ప్రజల కోసం అణగారిన వర్గాల కోసం ఆదివాసుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి ఈరోజు మన మధ్యన లేదని కన్నీటి పర్యంతమయ్యారు.. ఇంతకుముందు తన జీవన సహచరిని తన భాగస్వామి అర్ధాంగిని విప్లవ పోరాటంలో పోగొట్టుకోవడం జరిగింది కొడుకు రమేష్ డిసెంబర్ నెలలో లొంగి పోయారు , కోడలు , కూతురు చత్తీస్గడ్ రాష్ట్రంలో జైల్లో ఉన్నారు. చందర్ అమర హై! మా అన్న కామ్రేడ్ అమరా హై!! అంటూ నినాదాలు చేశారు.

## ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్

**- పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన**

**సూర్య ఇందూర్**




ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం సందర్శించారు. ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగిం చుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఆదివారం సాయంత్రం నాటితో ముగియగా, కట్టుదిట్ట మైన పోలీసు బందోబస్తు మధ్యన కౌంటింగ్ హాల్ కు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, ఎన్నికల విధుల్లో నియమిం చబడిన పోలీసు సిబ్బంది చివరి రోజైన ఆదివారం నాడు పెద్ద సంఖ్యలో ఐ.డీ.ఓ.సీ లోని ఫెసిలిటేషన్ సెంటర్ కు తరలివచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవిబాబు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు ఉన్నారు.

## టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**-పార్టీ మండల అధ్యక్షుడు భీమ్రావ్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలో వివిధ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని పార్టీ మండల అధ్యక్షుడు భీమ్రావ్ అన్నారు.ఆయన ఆదివారం లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో మండల కమిటీ ఆధ్వర్యం లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడు తూ పార్టీని బలోపేతం చేయడంకోసమే గ్రామ గ్రామాన వెళ్లి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగుర వేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు విశ్వేశ్వర శర్మ, జనరల్ సెక్రెటరీ బండారి వెంకటరెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు తిరుమల కిషన్,కమ్మరి కృష్ణ,ఈరన్న రాములు,వడ్ల తిరుపతి, కుడుమ సాయిలు,బంగ్లా సాయిలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సాయంత్రం5 నుండి ఈనెల 11న పోలింగ్ మూగి సె వరకు
## అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు డిపోలు దుకాణాలు బంద్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




మున్సిపల్, మున్సిపాలిటీ ఎలక్షన్స్ నేపథ్యంలో రేపు అనగా ఈనెల సోమవారం 09 సాయంత్రం 05.00 గంటల నుండి 11 సాయంత్రం ఓటింగ్ ముగిసే వరకు కామారెడ్డి మున్సిపల్ బాన్సువాడమున్సిపాలిటీ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు డిపో లు, కల్లు దుకాణాలు, ఆర్మీ క్యాంటీన్, హరిత(టీడీ1) మూసి ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని మద్యం దుకాణాలు మూసి యుంచవలెనని, అంతేకాకుండా ఎక్కడ ఎలాంటి బెల్ట్ షాపులతో పాటు అన్ని మద్యం దుకాణాలు మూసి ఉంచా లని కామారెడ్డి జిల్లా మద్యనిషేధ మరియు అబ్కారి అధికారి హనుమంతరావు తెలిపారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి సర్పంచ్ శేఖర్

**సూర్య పిట్లం**



కస్తూరిబా గాంధీ బాలి కల విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పిట్లం సర్పంచ్ కుమ్మరి శేఖర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఆదివారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థిని లకు ఉన్న వసతులను పరిశీలించారు.. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందుతున్న వసతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు భోజనం వండుతున్న వంటగదిని ఆయన పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థిని లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచిం చారు. విద్యార్థులను క్రమశిక్షణతో విద్యను బోధించాలని సూచించారు విద్యార్థినులకు అందిస్తున్న భోజనం నాణ్యతను, వంట గది పరిశుభ్రతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వంట గదిని నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రోజ్, తో పాటు అశోక్, నవీన్ తదితరులు ఉన్నారు.

# ఇష్టపడి చదివితేనే రేపటి భవిష్యత్

## - ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బోండ్ల రాజేందర్ వెల్లడి

**సూర్య, మోర్తాడ్**

మారుతున్న ప్రపంచంలో సాంకేతికతలో కొత్త పుంతలు వస్తున్న వేళ ఇష్టపడి చదివితేనే లక్ష్యాన్ని చేరుకోవచ్చని, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బోండ్ల రాజేందర్ అన్నారు. బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం మోర్తాడ్ లో జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులకు రాజేందర్ ప్రేరణాత్మకమైన విలువలతో కూడిన విషయాలపై అవగాహన కల్పించారు. నేడు విద్యా విధానాలతో పాటు బోధన పద్ధతులు కూడా మారుతున్నాయని, ఇలాంటి పరిస్థితులలో ప్రతీ ఒక్కరు తాము నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా సమయం కేటాయించుకోవాలని అన్నారు. సెల్ ఫోన్ లకు ఎంత దూరంగా



వుంటే ఫలితం అంత త్వరగా పొందవచ్చని అన్నారు. పిల్లల సర్వతోముఖాభివృద్ధి కోసం తల్లిదండ్రులు ఎంతో తపన పడతారని, వారి చెమట కష్టాన్ని గుర్తెరిగి అడుగు ముందుకు వేయాలని సూచించారు. ప్రపంచంలో ఎందరో మహనీయులు ముందుగా కష్టాల నుండే ముందడుగు వేశారని, చరిత్ర ఇదే చెప్తుందని అన్నారు. ఎందరో మహనీయుల జీవిత గాధలను ఉదాహరణంగా చెబుతూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రానున్నది పరీక్షల సీజన్ కాబట్టి, ప్రతీ ఒక్కరు ప్రణాళిక బద్ధంగా సమయాన్ని కేటాయించుకుంటూ చదువుతే ఆశించిన మంచి ఫలితాలు పొందవచ్చని అన్నారు. చదువుతోపాటు ఆధునిక నైపుణ్యాలపై పట్టు పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ విజయ స్ఫూర్తి కార్యక్రమానికి ఆర్మూర్ డివిజన్లోని వివిధ పాఠశాలల నుండి దాదాపు 250 మంది పదవ తరగతి విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులం దరికీ పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రిని నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శిరిసినహాల్ నంబుల గిరి, బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ ఫౌండర్ డాక్టర్ షేక్ షఫీ, సెక్రటరీ మీసిమి రవీందర్, ట్రెజరర్ జువ్వి హరీష్ కుమార్, మోర్తాడ్ మండల అధ్యక్షులు నగేష్ పాల్గొన్నారు.

# ప్రజల్లోకి చొచ్చుకుపోతున్న లింగమేశ్వర్

### అనుభవం - సేవ - అభివృద్ధే ఆయుధాలుగా ఎన్నికల బరిలో కాంగ్రెస్ అభ్యర్థి



**సూర్య, బాన్సువాడ**

బాన్సువాడ మున్సిపాలిటీ 11వ వార్డులో ఎన్నికల వాతావరణం రోజురోజుకు ఉత్కంఠగా మారుతు న్న వేళ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడమల లింగ మేశ్వర్ ప్రజల మధ్యకు వెళ్లి విశేష ఆదరణ పొందు తున్నారు. ఇంటింటి ప్రచారం చేస్తూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూ, పరిష్కారానికి భరోసా ఇస్తూ ఓ సాధారణ కార్యకర్తలాగే మమేకమవుతూ ముందుకెళ్తున్నారు. యుక్తుడైన నాయకుడిగా గుర్తింపు పొందిన లింగమేశ్వర్‌కు రాజకీయంగా మంచి అనుభవం ఉంది. గతంలో ఎంపిటిసిగా సేవలందించిన ఆయన, బాన్సువాడ మున్సిపాలిటీ ఏర్పాటు అయిన తొలి పాలక మండలిలో కౌన్సిలర్‌గా పనిచేసి ప్రజలకు నిత్యసేవలు అందించారు. ఆ కాలంలో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అనేక ప్రజోపయోగ కార్యక్రమాలను ముందుండి నడిపించారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న లింగమేశ్వర్, గత అనుభవాన్ని ప్రజల ముందుంచుతూ అభివృద్ధే తన ప్రధాన అజెండాగా ప్రచారం సాగిస్తున్నారు. "వార్డు సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం. ప్రతి కుటుంబానికి మౌలిక వసతులు అందేలా పని చేస్తాను" అని ప్రజలకు భరోసా ఇస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండే నాయకుడిగా పేరున్న లింగమేశ్వర్‌కు వార్డులోని యువత, మహిళలు, వృద్ధుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఆయనకు బలంగా మారుతున్నాయి. అనుభవం, నిబద్ధత, సేవాభావం కలిసిన నాయకుడిగా లింగమేశ్వర్ ఎన్నికల బరిలో దూసుకుపోతుండగా, 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఆశలు నెలకొన్నాయి. ప్రజల్లోకి చొచ్చుకుపోతూ నమ్మకాన్ని గెలుచుకుంటున్న లింగమేశ్వర్ గెలుపు ఖాయమని కాలనీవాసులు ధీమా చేస్తున్నారు.

# నేడు ప్రవాస భారతీయుల దినోత్సవం

### - లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

**సూర్య, కామారెడ్డిజిల్లా ప్రతినిధి**




భారత దేశ చరిత్రలో జనవరి 9 కిప్రత్యేకస్థానంఉంది. మాతృ దేశం నుండి విదేశాలలో స్థిర పడిన వారు మాతృదేశాభివృ ద్ధికిమనసేవ లద్వారా, పెట్టుబడుల ద్వారా మాతృభూమి ప్రతిష్టను పెంచేం దుకు కృషి చేస్తున్న వారిని గుర్తించి గౌర వించే ఉద్దేశ్యంతో ఈ దినో త్సవం నిర్వహిస్తారు. 1956 జనవరి 9 మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా నుంచి తిరిగి వచ్చి న రోజువల్లచారిత్రక ప్రాధాన్యం ఏర్పడింది. గాంధీజీఅనుసరించినఅహింస, సత్యం, సత్యాగ్రహ పద్ధతులు అనుసరించి భా రత గడ్డ పై అడుగిడిన సంద ర్భంగా ప్రవాస భారతీయదినో త్సవంగాఎంపిక చేసారు. వారి నైపుణ్యం, సాంకేతికత, వ్యాపారం, పరిశ్రమలు, పరిశోధన రం గాల్లోసేవలుఅందిస్తూమాతృభూమి ఋణాన్ని తీర్చుకుం టున్నారు. భారతీయ సాంస్కృ తిక సంప్రదాయాలను విస్తరిం పచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంగా కార్యక్రమా లు, సమావేశాలు నిర్వహించి ప్రవాస భారతీయులు సమ స్యలు తెలుసుకొని పరిష్కర మార్గాల కోసం ప్రయత్నిస్తా రు. వారి సేవలను గుర్తించి గౌరవపురస్కారాలు, సన్మానించడం వేడుకల్లో భాగంగానిర్వ హిస్తారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మంత్రిగా నా వంతు కృషి చేస్తాం

**-ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ కృషి ఎనలేనిది**

**-పలు వార్డుల్లో ప్రచారం చేసిన మైనారిటీ అండ్ స్పోర్ట్స్ మినిస్టర్ అజారుద్దీన్**

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ కృషి ఎనలేనిదని క్రీడల మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్ ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ప్రచారంలో పలు వార్డుల్లో మంత్రి హజారుద్దీన్ ప్రజలతో మాట్లాడుతూ మున్సిపల్ వార్డులోని 12 మంది కౌన్సిలర్లను తప్పనిసరిగా ప్రజలు గెలిపించుకుని తీరాలని ఎల్లారెడ్డి పట్టణంలో మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ ఎంతో కృషి చేస్తున్నారని ఆయన సేవలు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఎల్లారెడ్డిలో ఏటీసీ సెంటర్, మినీ ట్యాంక్ బండ్, వంటి పనులు ఎన్నో జరుగుతున్నాయని ఇంకా అభివృద్ధి చేయడం ఆయన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, ఏడవ వార్డు అభ్యర్థి మతమాల భాగ్యవతి ఎనిమిదవ అభ్యర్థి మునుగొండ శ్రీనివాస్, తొమ్మిదో వార్డ్ అభ్యర్థి తిరుపతి, పదవి అభ్యర్థి పద్మ శ్రీకాంత్, పలువురు వార్డు కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి,ఎమ్మెల్యేకు సన్మానం చేసిన సర్పంచులు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అయ్యపల్లి సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి,ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో క్యాబినెట్ మినిస్టర్ అజారోద్దీన్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ లను వారు మర్యాదపూర్వకముగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు.

# ర్యాగట్లపల్లి గ్రామ రెడ్డి సంఘం సంఘ కార్యవర్గం ఎన్నిక

**సూర్య - బిక్కనూర్**

మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామ రెడ్డి సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకిటి గంగారెడ్డి, కార్యదర్శి రత్నం రెడ్డి,, కోశాధికారి మహిపాల్ రెడ్డి, సభ్యులు నాగన్నగారి సిద్ధిరాంరెడ్డి, సామ కరుణాకర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంఘ సభ్యులు మాట్లాడుతూ రెడ్డి సంఘ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉన్నారు.

# టిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ పాల్గొన్న 12వ వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి స్వామి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అల్టిమేట్ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక 12వ వార్డులో టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కాసర్ల గోదావరి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం రోజున భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాసర్ల గోదావరి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు తూట్లు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు పూర్తిస్థాయిలో నమ్మకం పోయిందని కాంగ్రెస్ పార్టీని చీదరించుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రం తెచ్చిన ఘనత కేసీఆర్ దేనిని మళ్లీ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టనున్నట్లు ఆమె తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీలో టిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయ ఢంక మోగిస్తుందని ఆమె అన్నారు. ఈ ర్యాలీలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసర్ల స్వామి, నరేష్ శీను వెంకటి, రమేష్, రాజేష్, లక్ష్మణ్, టిఆర్ఎస్ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు, పెద్ద స్థాయిలో పాల్గొన్నారు

# ఇన్ఫినిటీ లో ఆకట్టుకున్న ఎస్ ఎల్ సి కార్యక్రమం ...!

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇన్ఫినిటీ పాఠశాల లో ఆది వారం నిర్వహిం చిన ఎస్ ఎల్ సి కార్యక్ర మం అందరిని ఆకట్టుకుంది. గణితం, సైన్స్, పరిసరాల విజ్ఞానం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ సబ్జెక్టు లకు సంబంధించిన అంశాలను ప్రదర్శించారు. ఈ విద్యా సంవత్సరం లో నేర్చుకున్న అంశాలను వివరించారు. పెట్టిన మొదటి సంవత్సరంలోనే ఇలాంటి కార్యక్రమం సమర్థవంతగా నిర్వహించడం అభినందనీయమని పలువురు సందర్శకులు ప్రశంసించారు. ఈ కార్యక్ర మం లో ప్రిన్సిపాల్ ప్రవీణ జోషి, రమ్యశ్రీ, రేణుక, అనురాధ అర్చన, భాగ్య, స్వర్ణలత సన్నిధి, మహేశ్వరి, అలియా, ప్రవల్లిక మొ.వారు పాల్గొన్నారు.

# తగ్గు ముఖంగా గోదావరి నది

**సూర్య, రెంజల్**

మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది తగ్గు ముఖంగా ప్రవహిస్తుంది. ఆదివారం గోదావరి నదిలో నీరు తగ్గు ముఖంగా నిలకడగా ప్రవహిస్తూ ఉండడంతో గోదావరి నదిలోని శివాలయం బయటకు కనిపిస్తోంది. దిగువ ప్రాంతమైనటువంటి ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుండి వరద కాలువల మరియు లిఫ్ట్ కాలువల నుండి గోదావరి నీళ్ల పంట కొరకు సాగునీరును విడుదల చేయడంతో గోదావరి నదిలో నీరు తగ్గుతుండడంతో శివాలయం కనిపిస్తూ ఉంది. గోదావరి నదికి జిల్లాలోని మరియు ఇతర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్నానాలను ఆచరించి మొక్కులను చెల్లించుకున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1970-71 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం వారు చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకు న్నారు.